
# మధ్యతరగతి మందుగోల



**జొలా నటరాజు**

**అదొక పోష్ కాలనీ. ఆ కాలనీలో వున్నవాళ్ళందరూ బాగా డబ్బున్నవాళ్ళే. ఆ వీధిలో మొదటిగా కనిపించే ఒక అందమైన బంగళా విద్యుద్దీపాల కాంతిలో మరింత అందంగా మెరిసిపోతున్నది.**

బంగళా ముందు విశాలమైన గార్డెన్‌లో పచ్చటి ముఖమల్‌లాంటి గడ్డి మధ్య ఫౌంటెన్. ఆ బంగళా ముందున్న లేటెస్ట్ డిజైన్‌లో వున్న పెద్ద గేటు ముందు ఒక ఖరీదైన కారు ఆగి హారన్ మోగించడంతో కునికిపాట్లు పడుతున్న గూర్ఖా ఉలిక్కిపడి గేటు తెరిచాడు.

రాత్రి పదకొండు గంటలు దాటి ముప్ఫయి నిమిషాలు చూపిస్తూ గడియారం ఒక గంట కొట్టింది.

కాలింగ్ బెల్ మోత విని తలుపు తీసిన సువర్ణ తూలి పడబోతున్న సందీప్‌ను గట్టిగా ఒడిసి పట్టుకొని లోనికి తీసుకెళ్తూ "రంగయ్యా" అంటూ కేక వేసింది. నడుముకు తువ్వాలు చుట్టుకొంటూ పరుగు పరుగున వచ్చి సందీప్‌ను పట్టుకొని బెడ్ రూమ్ వైపు నడిపించుకుంటూ వెళ్ళాడు రంగయ్య. హాలులో తన స్నేహితురాలు ప్రమీలతో కబుర్లు చెబుతున్న సువర్ణ,

"సారీ ప్రమీ.. ఆ చెప్పు క్లబ్ సెక్రటరీ ఇంకా ఏం వాగింది?"

"సువర్ణా టైము పన్నెండు కావస్తోంది నేను వెళ్తాను. రేపు క్లబ్‌లో అన్ని విషయాలూ వివరంగా మాట్లాడుకోవచ్చు.. సరేనా?" అంటూ లేచింది ప్రమీలాదేవి.

"ఉండు గేటు వరకూ వస్తాను" అంటూ సువర్ణ ప్రమీల వెనుక నడిచింది.

"ఏమిటీ ఈ రోజు మీ వారికి కాస్త ఎక్కువైనట్లుంది?" సన్నగా నవ్వుతూ అడిగింది ప్రమీల గేటువైపు నడుస్తూ.

"ఆ ఏదో కొత్త కంపెనీ డైరెక్టర్లు వచ్చారట వాళ్ళతో కొన్ని వ్యాపారాలకు కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. మీటింగ్ తర్వాత పార్టీలు మామూలేగా" నవ్వింది సువర్ణ.

ఓకె.. గుడ్‌నైట్! సువర్ణా బై బై.. అంటూ స్నేహితురాలు ప్రమీలను కారెక్కించి లోనికి నడిచింది. బాత్‌రూమ్ వైపు తూలుతూ వెళ్ళబోయిన భర్త దగ్గరకు వెళ్తూ,

"ఉండండి నే వస్తున్నా అంటూ చేయూతనిచ్చి బాత్‌రూంకి తీసుకెళ్ళింది సువర్ణ. "సారీ డార్లింగ్ కొద్దిగా ఎక్కువయింది." ఫ్రెష్ అప్ అయి లోనికి వస్తూ అన్నాడు సందీప్.

"ఫరవాలేదు ఏమైనా తింటారా?" ప్రేమగా అడిగింది సువర్ణ.

"నో నో అన్నీ పార్టీలోనే అయిపోయాయి" అన్నాడు సందీప్ సువర్ణ భుజం మీద వాలిపోతూ.

"రండి రెస్టు తీసుకుందురుగాని" అంటూ డబుల్ కాట్‌పై సందీప్‌ను పడుకోబెట్టి లైటార్పి అటు పక్కగా పడుకున్నది సువర్ణ.

← ← ←

అది పట్టణానికి ఆనుకొని వున్న కార్మికవాడ.

ఆ లేబర్ కాలనీలో ఒక పెద్ద గుడిసె. దాంట్లో నీలమ్మ నూకరాజులు పదేళ్ళుగా కాపురం చేస్తున్నారు. పిల్లలిద్దరూ గుడిసెకున్న వసారాలో నులకమంచం మీద పడుకొని నిద్రపోతున్నారు.

తలుపు గుమ్మానికి ఆనుకొని కూర్చుని నూకరాజు కోసం ఎదురు చూస్తున్నది నీలమ్మ.

రాత్రి పది గంటలు కావస్తున్నది. దూరంగా కుక్కల అరుపులు వినబదు

తున్నాయి. కూనిరాగం తీసుకుంటూ చేతిలోని గుడ్డ సంచి వూపుకుంటూ నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వస్తున్నాడు నూకరాజు. సంచిలో రెండు మిఠాయి పొట్లాలు వున్నాయి. నూకరాజుని చూడగానే కళ్ళు పెద్దవి చేసుకొని సంతోషంగా ఎదురు వెళ్ళింది నీలమ్మ.

గప్పున బెల్లం సారా వాసన కొట్టింది.

"ఆ అయిందా తాగుడు" దీర్ఘం తీస్తూ చేతిలోని సంచి అందుకుంది నీలమ్మ.

"ఇయిగోనే డబ్బులు" జేబులోంచి డబ్బు తీసి ఇచ్చాడు నూకరాజు. నూకరాజు రిక్షా తొక్కి రోజుకి డెబ్బయి నుండి వంద రూపాయలు వరకూ సంపాదిస్తాడు. వచ్చిందాంట్లో ఇరవై రూపాయలు తన మందుకోసం ఖర్చుపెడతాడు. మిగిలిన డబ్బులు భద్రంగా నీలమ్మ చేతికిస్తాడు. రోజూ ఇదే వరస.

"రా నీళ్ళోసుకుందుగాని" అంటూ నీలమ్మ వేడినీళ్ళ తోడి నూకరాజు వీపుపై పోసి వీపు రుద్ది స్నానం చెయ్యించింది. నిషాలో సరిగా ఒళ్ళు తుడుచుకోలేకపోతుంటే కాస్త సాయం చేసింది. లుంగీ కట్టుకుని వచ్చి భోజనానికి కూర్చున్నాడు నూకరాజు.

"ఊరికే తాగమాకు మావా ఒళ్ళు పాడై పోతాది" అన్నం పెట్టి ఎదురుగా కూర్చుని సలహా ఇచ్చింది నీలమ్మ. గత పదేళ్ళుగా ఈ సలహా ఇస్తూనే వుంది నీలమ్మ.

"నాకు తెలవదా నీలమ్మా ఏదో ఒళ్ళు నొప్పులు తగ్గిపోతాయని రెండు గ్లాసులుచ్చుకుంటాను అంతే. మళ్ళీ పొద్దున్నే రిక్షా లాగాలి కదా" నచ్చ చెప్పడం లాంటిది కాదుగానీ ఇలా చెయ్యక తప్పదు అన్నట్లుగా చెప్పాడు నూకరాజు. పెళ్ళయిన దగ్గర్నుండీ ఇలా చెప్తూనే వున్నాడు నీలమ్మ వూ కొడుతూనే వుంది.

"సర్లే రా పడుకో" అంది నీలమ్మ నులక మంచం మీద దుప్పటి సర్దుతూ.

"పిల్లలిద్దరూ అన్నం తిన్నారా నీలమ్మా?" ప్రేమగా అడిగాడు నిద్రపోతున్న పిల్లల్ని చూస్తూ నూకరాజు.

"ఆ నువ్వింకా రాలేదని తినడం మానేసి కూసుంటారా?" అని ముసిముసిగా నవ్వుతూ మంచం మీద కూర్చున్న నూకరాజు పక్కన కూర్చుని గుండెల్లో ఒదిగిపోయింది నీలమ్మ. అప్పటిదాకా గుడిసె కిటికీలోంచి తొంగి తొంగి చూస్తున్న చంద్రుడు చల్లగా పక్కకి తప్పుకున్నాడు.

✵ ✵ ✵

నగరానికి ఒక పక్కగానున్న ఎంప్లాయిస్ కాలనీ అది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ కంపెనీల ఉద్యోగులు చిన్నచిన్న ఫ్యాక్టరీలలో గుమాస్తా ఉద్యోగాలు చేసేవాళ్ళు ఆ కాలనీలో జీవనం సాగిస్తున్నారు. మొత్తం మీద అందరూ మధ్య తరగతికి చెందినవారే. బాధ్యతలు బరువులూ అన్నీ తమ భుజస్కంధాలపై వేసుకొని మోసుకొస్తూ భారంగా జీవనం సాగిస్తున్న వాళ్ళే వారంతా. కొందరు ఉద్యోగులకు, ముఖ్యంగా ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేస్తున్న కొందరికి ఫాల్స్ ప్రెస్టేజ్‌లో బ్రతకడం తప్పని సరి అవుతోంది. ఒక రాజకీయ నాయకుడి మధ్యవర్తిత్వంలోనో, లేక రికమేండేషనులోనో ఆఫీసులో ఒక పనిచేసి పెడితే దానికి పార్టీలు చెల్లించే మూల్యం కొన్ని మామూళ్ళు, చిన్నచిన్న పార్టీలు, ఆ పార్టీల్లో కాస్ట్లీ డ్రింక్సు తాగి కాస్ట్లీ ఫుడ్ తింటారు. ఇవన్నీ కొందరు తప్పించుకోవాలన్నా తప్పించుకోలేని ఫాల్స్ ప్రెస్టేజ్ కార్యకలాపాలు. అలాంటి మధ్య తరగతి కుటుంబంలోంచి వచ్చిన వేణుగోపాల్ స్టార్ హోటల్లోని ఎటాచ్డ్ బార్‌లో ఖరీదైన డ్రింకు తాగి సుష్టుగా భోంచేసి ఇంటి ముఖం పట్టాడు. అతని ఇంటిలో మాత్రం పరిస్థితి రోజురోజుకీ విషమిస్తున్నది. పెళ్ళయి ఆర్నెల్లు కాకుండానే ఇద్దరి మధ్యా మనస్పర్థలు వచ్చాయి. అతని భార్య రాధ కూడా ఒక మధ్య తరగతి ఉద్యోగి కూతురు. పెళ్ళికి ముందే ఎన్నో తెలుగు నవలలు చదివి జీర్ణింపజేసుకున్నది. మధ్య తరగతివాళ్ళకెన్నెన్ని సమస్యలుంటాయో వారు ఎలా ఖర్చులు తగ్గించుకొని బ్రతకాలో అన్నీ కూలంకషంగా తన స్నేహితురాళ్ళతో చర్చిస్తూ ఉండేది ఎప్పుడూ.

ఆమె తండ్రి ఒక గవర్నమెంటు ఆఫీసులో సూపర్నెంటుగా పనిచేసి రిటైరయ్యాడు. రిటైరయి వచ్చిన సొమ్ములో కొంత డబ్బు పెట్టి ఒక పెళ్ళిళ్ళ పేరయ్య పుణ్యమా అని, జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న వేణుగోపాల్‌ను చవకలో కొనుక్కున్నాడు.

కాపురానికొచ్చిన కొత్తలోనే ఒకసారి పార్టీలో పాల్గొని విస్కీ వాసన కొట్టుకొంటూ వచ్చాడు వేణుగోపాల్.

దెబ్బ తిన్నట్లు చూసింది రాధ అతని వైపు.

"ఏమిటిది?" ప్రశ్నించింది కంగారుగా.

"ఏముంది యిలాంటివన్నీ మా వుద్యోగాల్లో మామూలే" తేలికగా చెప్పాడు బట్టలు విప్పుకుంటూ వేణుగోపాల్.

కళ్ళనీళ్ళ పర్యంతం అయింది రాధకు.

"ఇలాంటివి నాకిష్టం వుండదు" అంది అన్నం వడ్డిస్తూ.

**కథా రచయిత(త్రు)లకు మనవి**


'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికకు కథలు పంపేవారు ఈ క్రింది విషయాలు గమనింప కోరతాము.

☆ కథ అర ఠావు సైజులో 8 పేజీలు మించరాదు.

☆ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

☆ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

☆ కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్



"నాకు మాత్రం ఇష్టమా? నాలుగు డబ్బులు సంపాదించాలంటే యివన్నీ అనుభవించక తప్పదు. నేను భోంచేశాను నువ్వు తిను" అంటూ రూమ్‌లోకి వెళ్ళి బెడ్‌పై వాలిపోయాడు.

రాధకు ఆ పూట అన్నం సహించలేదు.

తక్కువ జీతమైనా ఏ ఆడంబరాలూ లేకుండా పొదుపుగా జీవిస్తూ హాయిగా భర్తతో కాలం గడపాలని ఎన్నో కలలు కన్నది. చివరికి తను చూస్తున్నదేమిటి?

అక్రమార్జన కోసం వెంపర్లాడుతూ దుర్వ్యసనాలకు లోను కాబోతున్న భర్తనా?

కంచంలో నీళ్ళుపోసి నేలమీద చాప పరుచుకుని పండుకుంది. మళ్ళీ నెల తిరగకుండానే ఈ రోజు కూడా వేణుగోపాల్ తాగి వచ్చాడు. లోనికి వస్తూ ఎదురెళ్ళిన రాధ చేతిలో మల్లెపూలు స్వీట్ పాకెట్ పెట్టాడు.

కోపంతో విసిరి కొట్టింది రాధ.

"ఈ రోజు మూడు పెద్ద బిల్సు పాస్ చేశాను. కంట్రాక్టర్లు మొహమాటపెట్టారు. సారీ" అంటూ రెండు వేలు కట్ట జేబులోంచి తీసి రాధ చేతికివ్వబోయాడు.

విసురుగా లోనికి వెళ్ళిపోయింది రాధ.

"ఏమిటే ఇలా డబ్బు సంపాదించకపోతే ఈ సిటీలో నాకొచ్చే జీతం సరిపోతుందనుకుంటున్నావా?" వెనుకగా వస్తూ అడిగాడు మత్తుగా ముద్దముద్దగా వస్తున్నాయి మాటలు.

"ఎందుకు సరిపోదు మీతో సమానంగా జీతం తెచ్చుకుంటున్నవాళ్ళందరూ హాయిగా బ్రతకడం లేదా? ఈ రోజు మంచి సీట్లో వున్నారు కనుక నాలుగు డబ్బులు సంపాదించి తాగుతున్నారు, రేపు సీటు మారితే ఏ సంపాదనా లేక జీతం చాలక అప్పులు చేసి తాగడం మొదలుపెడతారు" మధ్య మధ్యలో ఏడుస్తూ అంది రాధ.

"ఏంటే ఆ ఏడుపు నేను ప్రతిరోజు తాగి వస్తున్నానా?"

"ఇప్పుడు ఇలాగే మొదలుపెట్టి తరువాత రోజూ తాగటం మొదలుపెడతారు" అంది రాధ.

"నేనంత బలహీనుణ్ణి కాదు" స్థిరంగా పలకబోయాడు వేణుగోపాల్.

"మీరెంత బలహీన మనస్తత్వమో తెలుస్తూనే వుంది" దెప్పి పొడుస్తూ అంది రాధ.

"పొద్దస్తమానూ ఆఫీసరు అదలింపులతోనూ, కాగితాలతోనూ నలిగిపోయే నాకు అప్పుడప్పుడూ ఈ మాత్రం ఎంజాయ్ చేసే అవకాశం లేదా? లేదాని అడుగుతున్నాను" మరో దారిలో దబాయించసాగాడు వేణుగోపాల్.

"ఏమిటీ ఇలా మత్తుగా బెడ్‌మీద పడిపోవడం ఎంజాయ్‌మెంటా? ఉన్నదాన్తోనే సంతృప్తిగా తిని భార్యాపిల్లలతో హాయిగా గడపడంలో వున్న ఆనందం మరెక్కడ వుంటుందండీ? ఇలా తాగి తందనాలాడ్డం ఎంజాయ్‌మెంట్ అనుకుంటే మీది పొరబాటే" స్థిరంగా అంది రాధ.

"ఏమిటే వూరికే లెక్చర్లిచ్చేస్తున్నావ్ ఇంతకీ ఇప్పుడేమంటావ్?" ఉక్రోషంగా అడిగాడు వేణుగోపాల్.

"ఇలా తాగి ఇంటికి వస్తే నేను ఈ ఇంటిలో ఒక్క క్షణం కూడా ఉండను" రెచ్చిపోతూ ముక్కు చీదేసింది రాధ.


"పోతే పోవే నేనిలాగే తాగుతాను ఇలాగే ఎంజాయ్ చేస్తాను. నేను మగాణ్ణి నాకామాత్రం హక్కు లేదా?" అవాక్కయి చూస్తూ వుండిపోయింది రాధ.

బెడ్‌మీద వెల్లకిలా పడి నిద్రపోయాడు వేణుగోపాల్.

❋ ❋ ❋

ఆలస్యంగా నిద్ర లేచిన వేణుగోపాల్ "రాధా కొంచెం కాఫీ పట్రా" మత్తుగా అరిచాడు.

సమాధానం రాకపోయేసరికి "రాధా



## అమ్మకి తెలిస్తే ఇంకేముంది?

'తల్లి బాటలోనే నడుస్తా' నని చెప్పే ఈషా డియోల్ ప్రియుల గురించి ఆరాలు తీయలేక ముంబాయి విలేఖరులు తలపట్టుకుంటున్నారట! ఇప్పుడు తాజాగా ఈషా కొత్త ప్రియుడు డినోమారియా తమ్ముడు శాంటినో అంటూ అక్కడి పత్రికలు ప్రచురించాయి. దీని గురించి తెలిసిన ఈషా చిర్రుబుర్రులాడుతూ "నాది కలిసిపోయే మనస్తత్వం. ఆడా, మగా తేడా చూడను. దాన్ని చూసేవాళ్ళు అపార్థం చేసుకుంటే నేనేం చేయను. ఈ విషయాల గురించి మా అమ్మకి తెలిస్తే ఇంకేమైనా ఉందా?" అంటూ విరుచుకుపడిందిం. తెలియకుండా ఉందంటారా?


చదవండి! చదివించండి!!

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

**మే 2004 సంచిక**

విజ్ఞాన వినోదాల విపంచిక



రాధా" అంటూ గట్టిగా పిలిచాడు. రాధ పలుక లేదు.

"ఏమిటిదీ పొద్దున్నే ఎక్కడ తగలడింది" విసుక్కుంటూ లేచి వెళ్ళి వంట గదిలో చూశాడు. కనీసం స్టౌ వెలిగించిన జాడలు కూడా లేవు అక్కడ. పెరట్లోకెళ్ళి చూశాడు అక్కడా లేదు.

"చెప్పా పెట్టకుండా ఎక్కడి వెళ్ళింది చెప్మా" అనుకుంటూ హాల్లోకి వచ్చిన వేణుగోపాల్‌కి టేబుల్ మీద పేపర్ వెయిట్ కింద గాలికి రెపరెపలాడుతూ కనిపించింది ఒక కాగితం. ఆత్రుతగా తీసి చూశాడు.

శ్రీవారికి...

చెప్పకుండా వెళ్ళిపోయినందుకు క్షమించండి. ఎంత చిన్న సంపాదనైనా సర్దుకుని జీవించవచ్చుననే ధైర్యంతో మీ చెయ్యి పట్టుకొని ఇక్కడికి వచ్చాను. కానీ మీరు దుర్వ్యసనాలపాలై భవిష్యత్తులో నన్నూ నా పిల్లల్నీ క్షోభపెట్టే స్థితికి మీరు చేరుకోకముందే మా జీవితం నరకం కాకూడదని ఇంటి నుండి వెళ్ళిపోతున్నాను. ఇది ఈ సమస్యకు పరిష్కారం అవునో కాదో నాకు తెలియదు. నా బాధను అర్థం చేసుకుంటే మీలో తప్పకుండా మార్పు వస్తుంది. మీరు పిలిస్తే మళ్ళీ వస్తాను.

మీ రాధ.

ఉత్తరం చదివిన వేణుగోపాల్‌కి తల గిర్రున తిరిగిపోయింది. "ఏమిటి ఇలా జరిగింది తనే తప్పు చేసి రాధను బాధపెట్టానేమో అని ఆలోచిస్తూ కుర్చీలో కూలబడిపోయాడు.

"ఏమిటీ కథ ముగించకుండా అలా వదిలేశారు" అడిగింది నా శ్రీమతి నేను రాసిన ప్రతి కథా ఫెయిర్ కాకముందే ఆమె చదువుతుంది. ఆమె అభిప్రాయం కూడా తీసుకునే అలవాటు నాకుంది.


"ఎలా ముగించమంటావు. రాత్రి కళా కేంద్రంలో ప్రోగ్రాం చూద్దామని వెళ్తుంటే "రండి బాబూ రిక్షా మీద ఎల్దురుగాని" అంటూ నూకరాజు రిక్షా ఎక్కించుకున్నాడు.

"నూకరాజూ మందు మానేశావా? అని అడిగాను రిక్షా ఎక్కుతూ.

"లేదు బాబూ" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

"మానకపోతే ఛస్తావ్. మొన్న పేపర్లో వేశారు కల్తీ మందు తాగి ఎక్కడెక్కడ ఎంత మంది చనిపోయారో" చనువుతో గట్టిగా మందలించాను.

"పోతే పోనీండి బాబూ ఎదవ పేణం. నేను



## ఎందుకబ్బా?

హృతిక్ రోషన్‌తో కలిసి 'మిషన్ కాశ్మీర్', 'కోయి మిల్‌గయా' సినిమాల్లో నటించి మూడో సినిమా 'లక్ష్య' కూడా పూర్తి చేసిన ప్రీతిజింతాకి ఈ మధ్య ఓ సమస్య ఎదురైంది. అదేంటయ్యా అంటే ఆ సినిమా చివరలో ఓ వార్త వెలువడింది. లక్ష్యలో హీరోయిన్ ప్రీతిజింతాని హృతిక్ రోషన్ వద్దన్నాడని, అయితే నిర్మాతల పట్టుదల వల్ల ప్రీతి జింతానే ఉంచారని. కానీ ఎందుకొద్దన్నాడో తెలియక ప్రీతి హృతిక్ ఇంటికెళ్ళి అడిగేసిందట. ఏం చెప్పాడో కానీ సొట్టల బుగ్గల చిన్నది మిన్నకుండిపోయింది. హృతిక్ మాత్రం కనిపించిన వారికల్లా "నేనలా అసలు అనలేదు. కానీ ఈ వార్త బయటికొచ్చేసింది" అంటూ తెలియని వారికి సైతం తెలియపరుస్తున్నాడు. కారణమేంటో?

సచ్చినా నా పెళ్ళాం నాలుగిళ్ళలో పనీ పాటా సేసుకుని పిల్లల్ని పెంచుతాది. ఆళ్ళేమైపోతారో అన్న బెంగ నాకు లేదు బాబూ" సాఫీగా రిక్షా తొక్కుతూ అన్నాడు.

"ఒరే నువ్వు ఛస్తే నీ పెళ్ళాం ఎంత బాధపడుతుందో ఒక్కసారి ఆలోచించరా"

'ఒక రోజు బాధపడతాది రెండు రోజులు బాధపడతాది. ఆ తరువాత అదే మర్చిపోతాది బాబూ. మా లేబర్ కాలనీలో రోజు ఎవరో ఒకరు జబ్బు సేసో, లారీలు గుద్దేసో సచ్చిపోతానే వున్నారు బాబయ్యా. ఆళ్ళ పెళ్ళాలు పిల్లలూ బతకడం లేదా?" వాడి వాదన విని అవాక్కయి చూస్తుండిపోయాను.

కళా కేంద్రం దగ్గర రిక్షా దిగి మరోసారి గుర్తు చేశాను.

"నూకరాజూ నా మాట వింటే బాగుపడతావ్" అని

"ఎల్తాను బాబూ" అంటూ రిక్షా సీటు మీద ఒక్కసారిగా ఎగిరి హుషారుగా తొక్కుకుంటూ వెళ్ళిపోయాడు.

కళాకేంద్రంలో ప్రోగ్రామయిన తరువాత నెమ్మదిగా సెంటరు వరకూ వెళ్తే ఆటోనో రిక్షాయో దొరుకుతుంది గదాని నడుస్తూ వస్తున్నాను.

నా ప్రక్కగా కారు ఆపి "ఎక్కరా" అన్నాడు సందీప్

డోరు తీసి సందీప్ పక్క కూర్చున్నాను.

ఖరీదైన విస్కీ వాసన. వేళ్ళమధ్య గోల్డ్‌ఫ్లేక్ కింగ్‌సైజు సిగరెట్టు.

"ఏరా సందీప్ నువ్వీ తాగుడు మానవా?"

"అరే ఒక మాట చెప్తా నీ బుర్రలో ఆలోచనలు రాకపోతే నువ్వు కథలు రాయ గలవా? రాయలేవు, అలాగే నా బిజినెస్‌లో మందు పార్టీలు లేకపోతే నాకు ఈ కాంట్రాక్టులు వుండవు. ఈ స్టేటస్ వుండదు. నా లైఫ్‌లో మందు పార్టీలు కూడా ఒక భాగం అన్నమాట. అర్థం చేసుకోరా" సాగదీస్తూ అన్నాడు సందీప్.

"మరి నీ ఆరోగ్యం గురించి ఎప్పుడైనా ఆలోచించావా?"

"అంటే నేను చచ్చిపోతానేమో అనా? నో వర్రీ బ్రదర్ నేను ఇప్పుడు హఠాత్తుగా చనిపోయినా నా కంపెనీ వ్యవహారాలు కాంట్రాక్టులు అన్నీ నా భార్య చూసుకోగలదు. ఆమె ఎం.బి.ఏ. చేసింది. కంపెనీని లాభాల్లో నడిపించే సామర్థ్యం ఆమెకుంది. అందుచేత నేను భవిష్యత్తు గురించి ఎప్పుడూ ఆలోచించను" నవ్వుతూ చెప్పాడు సందీప్.

"నువ్వు నా మాట వినవురా" అన్నాను ఒకింత బాధగా.

"మందు పార్టీల విషయం తప్పించి ఏద్దైనా చెప్పారా నేను వింటాను.

ఎంతైనా నువ్వు నా ప్రాణ స్నేహితుడివి గదా!"

ఇంటి దగ్గర డ్రాప్ చేసి వెళ్ళిపోయాడు సందీప్.

"అదీ సంగతి ఇక వేణుగోపాల్ విషయమంటావా పరిస్థితులే అతన్ని మారుస్తాయి. అతడు తప్పకుండా మారతాడని, వెళ్ళిపోయిన రాధను వెనక్కి పిలిపించుకుంటాడనే నమ్మకం నాకుంది." ✵